
# పిచ్చి రంగడు

ఆకుంది సాయిరాం



[ఈ సమాజపు కట్టుబాట్లతో, పేదల గుండెల్లో చిచ్చుపెట్టి, నిలువ నీడలేక చేస్తుంది, ఈ మానవత్వంలేని సమాజం.

ఈ పవిత్ర భారత దేశంలో పేదవాడికి జరిగే వింతలు ఎన్నెన్నో, కాలం మారుతుంది. చరిత్రలు మారుతుంది, నాయకులు మారుతున్నారు, మంత్రులు మారుతున్నారు, కాని పేదవాడి బ్రతుకు మాత్రం మైలురాయిలా నిలబడియుంది.

ఈ చరిత్ర మారేదెప్పుడు? ఈ కన్నీరు ఇంకేదెప్పుడు? ఈ కథ చదివి పాఠకులు కన్నీరు కార్చనవుసరం లేదు. కనీసం ఒక్క-క్షణం పేదవాడిని తలచుకుంటే అదే నాకు మహాభాగ్యం, అదే నేను అర్థించేది. —రచయిత.]

* * *

దినవారీ కూలీగా పనిచేస్తూ బ్రతికే అనాథ పదమూడేళ్ళ రంగడు హఠాత్తుగా ఓ రోడ్డు ప్రమాదంలో మతి స్థిమితాన్ని కోల్పోయాడు।

మతి స్థిరత్వం లేక తిరుగుతూ, తనలో తనే ఏదో మాట్లాడేసుకుంటూ, రోడ్ల మీద దొరికిన వస్తువుల్ని జేబులో కుక్కుకుంటూ, కన్పించిన వాణ్ణల్లా ఆపి ఏదో మాట్లాడేస్తూ, చిన్నపిల్లల్లా ప్రవర్తిస్తూ, తిక్కపనులు చేస్తున్న రంగణ్ని చూపి పిచ్చెత్తిపోయేడన్నారు చాలామంది।....

* * *

స్కూలునుంచి వస్తున్న పిల్లలు ఆగి ఆశ్చర్యంగా చూస్తున్నారు నవ్వుకుంటున్నారు....

రంగడు ఓ చెట్టు కొమ్మమీద కూర్చొని గుర్రంలా ఊహించుకొని స్వారీ చేసేస్తున్నాడు, అదిలిస్తూ।.... ఉండుండి గుర్రంలా సకిలిస్తున్నాడు।....

స్కూలుపిల్లలు పగిలబడి నవ్వుతున్నారు. వాళ్ళ నవ్వు చూసి ఉండుండి రంగడు కూడా పెద్దపెట్టున నవ్వేస్తున్నాడు।

హఠాత్తుగా స్వారీ ఆపి, సీరియస్‌గా ముఖంపెట్టి చెట్టు పైనుండి క్రిందకు దిగాడు। క్రింద కనబడిన రాళ్ళనీ, చెత్తనీ జేబులో కుక్కుకున్నాడు. అటూ ఇటూ పరీక్షగా చూస్తూ వచార్లు చేశాడు.

ఓ రబ్బరుస్పాంజి ముక్క దొరికితే నోట్లో వడేసుకుని నమలసాగేడు; ఓ బండరాయి మీద ఆలోచిస్తున్న భంగిమలో కూర్చొని।

ఉన్నట్టుండి - ఓ స్కూలు కుర్రాడు చిన్నరాయి తీసి రంగడిపైకి విసిరాడు.

రంగడు చటుక్కున కళ్ళు తెరిచి మీదపడ్డ రాయిని చూసి జేబులో పడేసుకున్నాడు. ఈ ఆట బాగుందనిపింపించింది పిల్లలకి ... మరో యిద్దరు రాళ్ళు విసిరారు।

రంగడు చటుక్కున కళ్ళు తెరిచి మీదపడ్డ రాయిని చూసి జేబులో పడేసుకున్నాడు. ఈ ఆట బాగుందనిపించింది పిల్లలకి. మరో యిద్దరు రాళ్ళు విసిరారు।

రంగడు వెకిలిగా నవ్వేసి రాళ్ళను జేబులో తోశాడు.

క్రమంగా రాళ్ళను విసిరే చేతులు పెరిగాయి. రాళ్ళ వేగం పెరిగింది.

ఓ రాయి విసురుగా వచ్చి రంగడి ముఖాన తగిలింది. 'అబ్బా।' అరిచాడు బాధగా.

పిల్లల్ని బెదిరించడానికి ఒక్కసారిగా వారి మీదకు వెళ్ళాడు. స్కూలుపిల్లలు - పిచ్చోడు ఏం చేస్తాడోనన్న భయంతో వెనుదిరిగి పరుగెత్తారు.... ఒకళ్ళమీద ఒకళ్ళు పడ్డారు. చిన్నపిల్లలకు దెబ్బలు తగిలాయి।....

అటు పిమ్మట పిచ్చిరంగడు ప్రమాదకారియైన పిచ్చి రంగడుగా ప్రమాదకారియైన పిచ్చివాడుగా పేరు పడ్డాడు ... ఊళ్ళో పిల్లల్ని బెదిరిస్తున్నాడని, కరుస్తున్నాడని, కొడుతున్నాడని అందరి చెవుల్లో పడింది. అందరి నోటా విని పించింది.

* * *

పిల్లలందరూ తనని చూసి బెదిరిపోయి ఎందుకు దూరంగా పారిపోతున్నారో అర్థం కాలేదు రంగడికి !.... స్కూలుపిల్లల్తో ఆడుకుందామని దగ్గరకెళ్తే చాలు వాళ్లు భయపడి గట్టిగా అరుస్తూ పారిపోతున్నారు. తనను పిల్లల దగ్గర కెళ్ళనివ్వకుండా తరిమేస్తున్నారు. పెద్దవాళ్ళు.... రాళ్ళతో కొడుతున్నారు. ఏం. వాళ్ళతో నేను ఆడుకో కూడదా? ఎంచేత? తనేం తప్పు చేశాడు? తనేవన్నా దెయ్యమా, రాక్షసా?....అసలు నన్ను పిచ్చివాడని ఎందు కంటున్నారు వీళ్ళు?....రకరకాల ఆలోచనలతో నిజంగానే పిచ్చెత్తిపోయేట్లు వుంది రంగడికి !

* * *

మిట్ట మధ్యాహ్నం....సూర్యుడు తన ప్రతాపాన్ని ఏక ధాటిగా చూపిస్తున్నాడు. ఎండకు భయపడి గాబోలు ఆ వీధంతా నిర్మానుష్యమయ్యింది.

ఆ వీధి మొదలలో ఓ మర్రిచెట్టు !

దాని కొమ్మపై రంగడు ఒంటరిగా కూచొని ఏవేవో మాట్లాడేసుకుంటూ చిన్నపిల్లల ఆటలు ఆడేసుకుంటున్నాడు.

ఆ మర్రిచెట్టు ఎదురుగా ఓ పెంకుటిల్లు !....

ఆ యిల్లు చలపతిరావు మాష్టారిది. ఆయన హైస్కూల్లో టీచరు. ఆ రోజు సోమవారం కావడంచే ఆయన స్కూలు కెళ్ళిపోయారు. ఇంకా రాలేదు !

ఆయన భార్య సునీత ! వారికి ఒక్కడే సంతానం ! పది నెలల చంటిబాబు.

బాబుని భుజాన వేసుకొని ఏదో పుస్తకం చదువుతూ వాకిట్లో కూచుంది సునీత.

కాసేపయ్యాక బాబు లేచాడు. ఆకలి వేస్తోంది కాబోలు ! మెల్లగా ఏడ్వడం మొదలెట్టాడు.

పాలు పట్టాలనుకొంటూ, వేడిపాలు తేపడానికి, చదువుతున్న పుస్తకాన్ని, బాబుని, బాబు ఆడుకోవడానికి ఓ బంతిని వుంచి లోనికి వెళ్ళింది సునీత.

బాబు మెల్లగా బంగురుతూ బంతితో ఆడసాగేడు. ఒకసారి బంతిని గట్టిగా తట్టేడు. అతి వేగంగా వాకిలి పై నుంచి జారుకుంటూ వచ్చి రోడ్డుమీద ఆగింది.

బంతిని తెచ్చుకోవాలని వాకిలి పైనుంచి బంగురుతూ రాసాగేడు. అంచుదాకా వచ్చాడు. క్రింద మెట్టుమీదకి చేరుకోవాలని ముందుకు వంగేడు. అంతే-క్రింది మెట్లుపై బోర్లా పడ్డాడు. నుదురు చిట్లింది.

ఒక్కసారిగా గుక్కపెట్టి ఏడవసాగేడు.

అంతవరకూ మర్రిచెట్టు కొమ్మపై ఆడుకుంటున్న రంగడు ఏడుపు విని చూశాడు. గబుక్కున చెట్టుకొమ్మ పైనుంచి క్రిందకు దూకాడు !





వీరా....

నమ్మికకు పాత్రమైన

బనియన్ల రకాలు

* అనిల్ ఫైన్ * అనిల్ కూల్ టెక్స్

* అరిసో (కలర్) * బ్రీఫ్స్ & ట్రంక్స్

——— తయారించువారు :———

Phone : 22411

**ANIL HOSIERY**

"SIDCO" Industrial Estate :

TIRUPUR - 638 602.

"అయ్యో పాపం....బాబు వాకిలిపై నుంచి పడి పోయాడు. అమ్మో....నుదిటిపైన దెబ్బ తగిలినట్లుంది. రక్తం వస్తున్నది. ప్చ్....ఎలా గుక్కపెట్టి ఏడుస్తున్నాడో పాపం నొప్పి పెడుతున్నట్లుంది...." బాబుని చూసి బాధగా అనుకున్నాడు. జాలితో నిండి హృదయం ద్రవించుకు పోయింది.

వెంటనే తత్కర్తవ్యం గుర్తొచ్చినట్లుగా గబగబా దగ్గర కెళ్ళాడు. క్రింద పడున్న బాబుని ఎత్తుకున్నాడు. "ఏరవకు బాబూ....పడిపోయావా? ఫర్వాలేదులే. అయ్యో ఊర్కో బాబూ! నొప్పిగా వుందా?" ఊరడిస్తూ ఆప్యాయంగా హత్తుకున్నాడు. బాబు నుదుటిమీది రక్తం రంగడి పెదాలకూ, చెంపలకూ అంటింది.

బాబుని బుజ్జగిస్తూ ఏవేవో మాట్లాడసాగేడు రంగడు.

బాబు అంత గట్టిగా ఏడుస్తున్నాడేవిటా అనుకుంటూ సునీత వేడిచేసిన పాలను సీసాలో పోసి, స్టౌ ఆపి గబగబా వచ్చింది బయటికి.

అంతే! బయట కన్పించిన దృశ్యం చూసి అలాగే బిగుసుకు పోయింది ఆమె!

రంగడి చేతుల్లో బాబు....బుబు నుదుట రక్తం!....

సునీత ఒక్కసారిగా అరిచింది. "అయ్యో....నా బాబూ! పిచ్చిరంగడు నా బాబుని కరిచేస్తున్నాడు. రండి - అయ్యో....నా బాబుని రక్షించండి!" భయంతో వణికి అరుస్తోందామె.

అరుపులు విని చాలా మంది వచ్చేశారు. రంగడి చేతుల్లోవున్న బాబునీ, బాబు నుదుట రంగడి పెదాలమీద ఉన్న రక్తాన్ని చూశారు. ఓ పెద్దమనిషి కర్ర పట్టుకొని దగ్గరకు వచ్చి "బాబుని కరుస్తావురా-వదుల్రా పిచ్చోడా!" కర్రతో రంగడి వీపుమీద ఒక్కటి వేశాడు.

రంగడు భయంతో, బాధతో పిచ్చిగా అరుస్తూ బాబుని మరింత హత్తుకున్నాడు. ఎందుకు అందరూ మూగి అరుస్తున్నారో, ఎందుకు కొడుతున్నారో అర్థం కాలేదు వాడికి.

పెద్దమనిషి రంగడి వీపుపై గట్టిగా మరోసారి కొట్టాడు.

రంగడు బాధగా అరిచాడు. నెమ్మదిగా బాబుని క్రిందకు దించాడు. తక్షణ కర్తవ్యంగా పరుగు మొదలెట్టాడు.

"కొట్టండ్రా .. ఈ పిచ్చోడు ఊళ్లో పిల్లల్ని తిరగకుండా చేస్తున్నాడు - తరిమేయండ్రా!" చాలా మంది రాళ్ళు విసురుతూ రంగడి వెంట పడ్డారు.

రాళ్ళు విసురుగా వచ్చి రంగడిమీద పడుతున్నాయ్.

రాళ్ళను తప్పించుకుంటూ పిచ్చిగా, పెద్దగా అరుస్తూ పరిగెత్తసాగేడు రంగడు.

ఎల్లప్పుడూ......
టి. ఎన్. హెచ్. వారి
* సైనిక్స్ * ఆర్. ఓ.
కలర్ బనిన్లనే
ఉపయోగించండి.


ఆంధ్రా మరియు ఒరిస్సా ఏజెంట్లు :—
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం - 4.

అంతలో ఓ పెద్దరాయి విసురుగా, వేగంగా వచ్చి తగలరాని చోట తగిలింది.

అంతే! బాధగా అరుస్తూ విలవిలా తన్నుకుంటూ వెల్లకిలా పడ్డాడు రంగడు. చేతులూ కాళ్ళూ కొట్టుకుంటున్నాడు.

రాళ్ళు విసిరిన వాళ్ళందరూ ఎక్కడి వాళ్ళక్కడ ఆగిపోయారు. కొంపదీసి చచ్చిపోడు గదా అనుకొన్నారు .. మనకెందుకు లేనిపోని గొడవ అనుకొని గబగబా వెనక్కి జారుకున్నారు.

ఒంటరిగా మిగిలాడు రంగడు!

నొప్పిని భరించలేక, లేవలేక బాధతో, దాహంతో ఒగురుస్తున్న పిచ్చిరంగణ్ణి చూడలేక మబ్బుల చాటుకు పోయాడు సూర్యుడు. జాలితో నిండిన ఆకాశం హఠాత్తుగా చల్లబడి కన్నీటిని ఘోరున వర్షించ సాగింది.

## మళ్ళీ ఐదేండ్లకు

17-2-85 శివరాత్రి సందర్భముగా ఈ నాటికను పోటీ ప్రదర్శనముగా యెలమంచిలిలో యూత్ ఫెడరేషన్, పాల సరఫరా కేంద్రం సహకారముతో ప్రదర్శింపబడినది. అందులో పాల్గొన్న నటవర్గం:—

శ్రీయుతులు:-ఎం. రమణారావు, బి. కాం, ఎం. గోవిందరావు, టి. సత్యం, ఎస్. సముద్రం, యు. బాబూరావు వారికి నా కృతజ్ఞతలను తెలుపుకుంటున్నాను.

రచయిత : టి. ఎస్ ఆనంద్.